epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 137 | మంగళవారం | 22.10.2024

# కాంగ్రెస్‌పై ముప్పేట దాడి చేస్తున్నరు



- బీజేపీ, బీఆర్ఎస్‌లో పదవుల కోసం పాకులాట
- గులాబీ టీంలో బావా.. బావమర్ది పోటాపోటీ!
- బీజేపీలోనూ నువ్వానేనా అంటున్న లీడర్లు..!
- కేంద్ర మంత్రి సంజయ్‌కు సిగ్గుందా..?
- కేసీఆర్, హరీశ్, కేటీఆర్‌కు దమ్ముందా..?
- కిషన్‌రెడ్డి, రఘునందన్ రావు మీ స్టాండ్ ఏమిటీ..?
- ప్రతిపక్షలపై కడియం ఫైర్
- ఎన్నికల సభను తలపించిన మార్కెట్ ప్రమాణస్వీకారం

"బండి సంజయ్ నీకు సిగ్గు ఉందా.. కేంద్ర మంత్రి హోదాలో ఉండి రోడ్లపై ధర్నా చేసుడేంది.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌కు 2014 ఎన్నికలకు ముందు ఎన్ని ఆస్తులు ఉండే.. ఇప్పుడు ఎంత ఉన్నాయి.. ఈ ప్రశ్నకు మీకు జవాబు చెప్పే దమ్ముందా..? ఇక బీజేపీ మరో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు హైడ్రాపై మీ స్టాండ్ ఏంటీ..?' అంటూ ప్రతిపక్ష లీడర్లను ఏకిపారేశారు మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఎన్నికల సభను తలపించింది. మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యనేతలంతా కాంగ్రెస్‌పై జరుగుతున్న ముప్పేట దాడిపై తీవ్రంగా స్పందించారు. - మన చౌరాస్తా ప్రతినిధి, జనగామ

2లో..





పోలీస్‌కు 3

## విశ్రాంతి ఉండదు

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



స్థానిక సంస్థల్లో 3

## సత్తా చాటాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



జనగామ మార్కెట్ పీఠాన్ని 4

## బీసీ(ఏ)కే ఇవ్వాలి

- గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

General News



# కాంగ్రెస్‌పై ముప్పేట దాడి చేస్తున్నరు

- బీజేపీ, బీఆర్ఎస్‌లో పదవుల కోసం పాకులాట
- గులాబీ టీంలో బావా.. బావమర్ధి పోటీ!
- బీజేపీలోనూ నువ్వానేనా అంటున్న లీడర్లు
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు సిగ్గుందా..?
- కేసీఆర్, హరీశ్, కేటీఆర్‌కు దమ్ముందా..?
- కిషన్‌రెడ్డి, రఘునంద్‌రావు మీ స్టాండ్ ఏమిటీ..?
- ప్రతిపక్ష నేతలపై ఎమ్మెల్యే కడియం ఫైర్
- ఎన్నికల సభను తలపించిన మార్కెట్ ప్రమాణస్వీకారం

**మన చౌరాస్తా ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహించిన సభ ఎన్నికల సభను తలపించింది. ఈ సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు మార్కెట్ డైరెక్టర్లను కడియం అభినందించారు. అనంతరం మాట్లాడుతూ జనగామ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు వరప్రదాయని అని అన్నారు. తాను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయం జిల్లాకు ఎంతో మేలు చేసిందన్నారు. ఆనాడు నాటిన ఈ దేవాదుల బీజం.. మొక్కై.. చెట్టై.. ఇప్పుడు మహా వృక్షంగా జనగామ జిల్లా రూపు రేఖలు మార్చించిందని పేర్కొన్నారు. దేవాదులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ రాష్ట్రంలోనే నేడు అత్యధిక ధాన్యం దిగుబడి వచ్చే జిల్లాగా జనగామ మారిందన్నారు.

## ప్రతిపక్షాలపై కడియం ఫైర్

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన విద్యార్థులు, నిరుద్యోగులను అడ్డుపెట్టుకుని అనవసరమైన ఆందోళనలు చేస్తూ వారిని పెడదారి పట్టిస్తున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పైన, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ, బీఆర్ఎస్ ముప్పేట దాడి చేయడం సరికాదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క గ్రూప్ 1, డీఎస్సీ నిర్వహించకుండా ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు, కేటీఆర్ మధ్యలో పోటీ ఏర్పడిందన్నారు. పేపర్లు, టీవీ ఛానల్‌లో పోటీ పడి మరీ పెయిడ్ ఆర్టికల్స్ రాయించుకుంటున్నారని ఆరోపించారు. 10 ఏళ్లలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచుకున్నారని, 2014లో కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఈ రోజు వారి ఆస్తులు ఎన్ని.. ఈ ప్రశ్నకు జవాబు చెప్పే దమ్ముందా అని కడియం సవాల్ విసిరారు.

## బండి సంజయ్‌కు సిగ్గుండాలి..!

ఇక బీజేపీ నేతలకు ఏ హక్కు ఉందని తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండి పడ్డారు. బండి సంజయ్ ఒక కేంద్ర మంత్రి అనే విషయం మర్చిపోయి రోడ్డుపై కూర్చొని ధర్నా చేయడానికి సిగ్గుండాలని ఘాటుగా విమర్శించారు. కేంద్రంలోని మోడీ గతంలో ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. కనీసం 2 లక్షల ఉద్యోగాయాలు కూడా ప్రకటించలేదని విమర్శించారు. బీజేపీ నాయకులు ఒకరు హైడ్రాను సమర్ధిస్తే, మరొకరు విమర్శిస్తున్నారని, ఒకరు మూసి ప్రక్షాళన చేయాలంటూ.. మరొకరు వద్దంటూ.. మాట్లాడడం వారిలో వారికి క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు. ఏ ఒక్క ప్రాజెక్టును తెలంగాణకు తీసుకురాలేని నాయకులు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్యే మండి పడ్డారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు ఎవరికి రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. వీరికి దమ్ముంటే అందరూ ఒక ప్రెస్ మీట్ పెట్టి వారి హైడ్రాపై వారి స్టాండ్ ఏమిటో ప్రకటించాలని సవాల్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరూ తోడుగా నిలబడాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

## రైతులకు రూ.5లకే భోజనం...

జనగామ వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు రూ.5లకే మధ్యాహ్న భోజనం అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. ఈ మేరకు కొత్త మార్కెట్ కమిటీ మొదటి మీటింగ్‌లోనే తీర్మానం చేసి ప్రారంభించాలని కోరారు. అలాగే మార్కెట్ అభివృద్ధి కావాల్సిన తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.









# కన్నను గుర్తు చేసిన కడియం

- నాకు పరుశరాములన్న ఒక్కడే తెలుసు
- జనగామ నుంచే నా ప్రస్థానం మొదలైంది

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ప్రాంతంతో తనకు విడదీయని అనుబంధం ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తుచేసుకున్నారు. 1987లో తాను జనగామలో లెక్చరర్‌గా పనిచేశానని.. నాడు ఆ పోస్టుకు రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. అప్పట్లో రాజకీయాల్లో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడ్డానని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని ఎదిగానని పేర్కొన్నారు. ఇప్పుడు ఉభయ రాష్ట్రాల్లో కడయం అంటే ఒక బ్రాండ్ అని చెప్పుకొచ్చారు. అనాడు.. తనను రాజకీయాల్లో చూసిన 'మా అన్న.. కన్న పరశురాములన్న ఇక్కడే ఉన్నాడని.. ఆయన ఒక్కడే ఇప్పుడు తెలుసు' అని కడియం అన్నారు. దీంతో ప్రెస్ గ్యాలరీలో ఉన్న సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశురాములు ఒక్కసారిగా లేచి కడియంకు నమస్కారం చేశారు. కన్న తెలంగాణ ఉద్యమంలో జేఏసీ నేతగా కీలకంగా పనిచేశారు. ప్రస్తుతం అగ్రగామి ఎడిటర్‌గా, లయన్స్ క్లబ్ ప్రతినిధిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# అట్టహాసంగా జనగామ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా సాగింది. ఉయదం నిర్ణయించి ముహూర్తానికి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్ కొల్లూరు నర్సింహులుతో పాటు డైరెక్టర్లు శీలం కొండల్‌రెడ్డి, బానోత్ బన్సీ, నామాల శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, బి.శ్రీలతారెడ్డి, ఎండీ బాషామీయా, నీలం మోహన్, బండ కుమార్, తోటకూర రమేశ్, గాదె రమేశ్, వనపర్తి శ్రీనివాస్, నాగబండి రవీందర్ మార్కెట్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్ శివరాజ్

జనగామ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని చైర్మన్ శివరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఒక సామాన్య రైతు బిడ్డనైన తాను దాదాపు 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ ఎల్లప్పుడు గుర్తిస్తుందన్నారు. ఇందుకు తానే సాక్ష్యంగా శివరాజ్ యాదవ్ అన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



Local News



# స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి

■ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. జనగామలో సోమవారం జరిగిన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. రైతుని రుణ విముక్తిని చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో మొదటి సారిగా 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఇప్పటికీ 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్ట పడి పని చేసే కార్యకర్తను గుర్తిస్తుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షలకు కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని.. చేసేదే చెబుతుందని ఆమె పేర్కొన్నారు. జనగామ మార్కెట్ పెద్దదని, మార్కెట్ కమిటీపై బాధ్యతలు కూడా పెద్దగానే ఉంటాయన్నారు. మార్కెట్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ పేర్కొన్నారు. సమావేశానికి కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా.. మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సీనియర్ నేతలు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, నూకల బాల్‌రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, మిద్దపాక స్టాలిన్, గాదెపాక ప్రసాద్, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## 'జనగామ టైగర్' కొమ్మూరి..

జనగామ డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని వరంగల్ ఎంపీ కడియం కావ్య పొగడ్తలతో ముంచేత్తారు. సమావేశంలో మాట్లాడుతున్న కావ్య వచ్చిన అతిథులకు గౌరవ స్వాగతం పలుకుతూ.. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరిని 'జనగామ టైగర్' అని సంబోధిస్తూ స్వాగతించారు. దీంతో సభ ప్రాంగణమంతా కార్యకర్తల కేరింతలతో దద్దరిల్లింది. ప్రతాప్‌రెడ్డి సైతం ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురై.. పక్కనే ఉన్న కడియం శ్రీహరితో నవ్వుల్లో మునిగిపోయారు.

# విశ్రాంతి లేని ఉద్యోగి.. పోలీస్

■ జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

■ ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** ఎండా.. వాన, రాత్రి.. పగలు అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి పనిచేసే విశ్రాంతి లేని ఉద్యోగి పోలీసు అని జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రజల రక్షణలో పోలీస్ సేవలు కీలకమని వారి సేవలను కొనియాడారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్‌తో పాటు డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు అమరులైన పోలీసులకు ఘన నివాళులర్పిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని, ప్రతి ఒక్కరూ ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అన్నారు. పని గంటలతో పని లేకుండా అన్ని పరిస్థితుల్లో.. అన్ని వేళల్లో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు ముందుంటారన్నారు. బాధ్య



తయుతంగా పనిచేస్తున్న జిల్లా లోని ప్రతి ఒక్క పోలీస్ అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

■ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకొని వస్తారని, వారి వినతులను వీలైనంత త్వరగా అధికారులు పరిష్కారించాలన్నారు.



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

■ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులందరు నవంబర్ 6 వరకు నమోదు చేసుకోవాలని, ఉపాధ్యాయ సంక్షేమం కోసం, విద్యారంగ వికాసం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఓట్ల నమోదు కోసం జనగామ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ మార్చ్ లో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లు నమోదు చేసుకోవాలని, నవంబర్ 2018 నుంచి నవంబర్ 2024 మధ్య 6 సంవత్సరాల మధ్యకాలంలో కనీసం 3 సంవత్సరాలు పైబడిన సెకండరీ పాఠశాల ఆ పైన ఉన్న విద్యాసంస్థలలో పని చేసే వారు ఓటర్లుగా అర్హులని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గడిచిన ఐదున్నర సంవత్సరాల కాలంలో అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం నిరంతరం కృషిచే సారని అందుకే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరోమారు వారికి అవకాశం ఇచ్చిందని, వారి అభ్యర్థిత్వం ప్రకటించగానే చాలా ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు మద్దతు తెలపడం గెలుపు సూచిక అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అన్నారు. జనగామ మండలంలోని మహాత్మా జ్యోతిభా పూలే స్కూల్, డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మొత్తం 12 పాఠశాలల్లో నమోదు కోసం పత్రులను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి సుధీర్ రెడ్డి, వివిధ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ నర్సయ్య, శ్రీనివాస రావు , చంద్రమౌళి, వీరాంజని, వెంకటేశ్వర్లు, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



# 'ప్రతిపక్షాలకు స్థానం కల్పించాలి'

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** గ్రామ కమిటీల్లో అన్ని పార్టీలకు అవకాశం కల్పించాలని సీపీఎం లింగంపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు తాడెం రాములు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల్లో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించకుండా సొంత పార్టీ వారే వేసుకోవడంతో నిరుపేదలకు అర్హులకు అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీగానే మిగిలిపోతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు సముచిత స్థానం కల్పించి పేదలకు అన్ని పథకాలు అందే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ, శాఖ కార్యదర్శి బడంగల బలరాములు, పుట్ట సిద్దయ్య, జంగ పోచయ్య, తాడూరు నరసింహులు, అమరాజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ పీఠాన్ని బీసీ(ఏ)కే ఇవ్వాలి

## రిజర్వేషన్‌ను అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని రిజర్వేషన్ ప్రకారం బీసీ (ఏ)కు కేటాయించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకుడు బూడిది గోపి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ మెమోరాండం సమర్పించారు. అనంతరం కొలిపాక నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ చైర్మన్ నియామకం చేపట్టడం ఆనందించదగ్గ విషయమైనప్పటికీ ఆ మార్కెట్ల చైర్మన్ల నియామకంలో 2018 రిజర్వేషన్ రొటేషన్ జీవో ప్రకారం జనగామ చైర్మన్ నియామకం జరగలేదన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బీసీ(ఏ) వర్గానికి కేటాయించబడితే బీసీ (డీ) వర్గానికి చెందిన శివరాజ్ యాదవ్ ను నియమించడం సరికాదన్నారు. 42 బీసీ(ఏ) కులాలను పరిగణలోకి తీసుకోకుండా జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించినట్లే అని అన్నారు. కొమ్మూరి కోటి రూపాయలు తీసుకుని మార్కెట్ చైర్మన్ పదవిని అమ్ముకున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా జనగామ చైర్మన్ నియామకాన్ని రద్దు పరచి బీసీ(ఏ) వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సమితి పట్టణ అధ్యక్షుడు ఎలకంటి వెంకటేష్, నాయకులు కళ్యాణం లింగం, కొడిపాక భాస్కర్, కొత్తపెల్లి అవినాష్, బీసీ కులాల ఫెడరేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జిల్లెల గణేష్ , బెస్త గంగపుత్ర సంఘం జిల్లా నాయకులు పూస వెంకట్, పూస చంద్రశేఖర్, పంపర హరీష్, పూస నిఖిల్ రాజ్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు ఉల్లేంగల వెంకటేశ్వర్లు, ఉల్లెంగల శేఖర్, రజక రిజర్వేషన్ జిల్లా నాయకులు ఎదునూరి వీరన్న, కొలిపాక రాములు, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు తుపాకుల బాల నారాయణ, పూసల సంఘం జిల్లా నాయకులు పగిడిపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.



## అమరవీరులకు వందనం..

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం జనగామ పట్టణంలో పోలీస్ అధికారులు, ప్రజలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ పార్థసారథి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జనగామ సీఐ దామోదర్ రెడ్డి, నర్మెట, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐలు అబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి, వేణు, ఎస్సైలు హమీద్, రాజేశ్, చెన్నకేశవులు, మాచర్ల శ్వేత, ఏ.శ్వేత, నరేశ్, నగేశ్, నవీన్, రాజన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు. *- మన చౌరాస్తా, జనగామ*



# సీటీ స్కాన్ కోసం నిరసన

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ప్రధాన హాస్పటల్‌లో సీటీ స్కాన్ ఏర్పాటు చేయాలని 8 ఏళ్లుగా వినతులు, నిరసనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జనగామ జేఏసీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేసి మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనగామ జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.






'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

మన చౌరాస్తా

22.10.2024 మంగళవారం

## రివాల్వర్ రీటాగా

# కీర్తి సురేష్

**మన చౌరాస్తా, సినిమా :** 2000 సంవత్సరంలో బాల నటిగా కెరీర్ ప్రారంభించింది అందాల ముద్దుగుమ్మ కీర్తిసురేష్. గురువారం ఈ అమ్మడి పుట్టిన రోజు. ఈ ముద్దుగుమ్మ 2013 లో ప్రముఖ మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం గీతాంజలితో నటిగా రంగప్రవేశం చేసింది. కీర్తి కాలేజీ ఫ్యాషన్ డిజైన్ చదివింది. ఫ్యాషన్ డిజైన్ పై తనకున్న మక్కువపై దృష్టి సారించి పలు దుస్తులను డిజైన్ చేసింది. ఆ తర్వాత 2015లో తమిళ చిత్ర దర్శకుడు ఎల్. విజయ్ దర్శకత్వం వహించిన "ఇతు ఎన్న మాయం" చిత్రంలో నటుడు విక్రమ్ ప్రభు సరసన తమిళంలో నటిగా ఆమె రంగప్రవేశం చేసింది. ఈ సినిమా కోసం 2015లో తమిళ డెబ్యూ నటి అవార్డును గెలుచుకుంది. ఆతర్వాత రామ్ పోతినేని హీరోగా నటించిన నేను శైలజ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఆ తర్వాత వచ్చిన మహానటి సినిమాతో ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ఈ సినిమా తర్వాత కీర్తిసురేష్ కు అవకాశాలు వెట్టుకుంటూ వచ్చాయి. ఇక ఇప్పడు ఈ చిన్నది తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. యంగ్ హీరోలతో పాటు స్టార్ హీరోల సరసన కూడా నటిస్తుంది కీర్తిసురేష్. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటుంది ఈ బ్యూటీ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీఓరియెంటడ్ సినిమాల్లోనూ నటిస్తూ మెప్పిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కీర్తి నటిస్తున్న కొత్త సినిమా టీజర్ ను విడుదల చేశారు. కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ చిత్రంలో కీర్తి సురేష్‌తో పాటు రాధిక శరత్‌కుమార్, సునీల్, అజయ్ ఘోష్, రెడిన్ కింగ్స్లీ, సూపర్ సుబ్బరాయన్, జాన్ విజయ్ నటిస్తున్నారు. దర్శకుడు JK చందూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఫ్యాషన్ స్టూడియో నిర్మించింది. కీర్తి సురేష్ ఈ సినిమాలో పోలీస్ పాత్రను పోషిస్తోంది. ఇక టీజర్‌లో ఆమె తన బ్యాగ్ నుంచి తుపాకీని తీసి కాల్చే దృశ్యాలను చూపించారు. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో డైరెక్ట్ గా విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇక ఈ టైటిల్ టీజర్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.